GHP13-4-TE

# నీవు యేసుకు శిష్యు డవా? - ప్రోగ్రాం - 4

**అనౌన్సర్a:...**ఈ రోజు జాన్ యాంకర్ బర్గ్ కార్యక్రమంలో – తనను నమ్మినవారు ఎలా జీవించాలని యేసు ఆశిస్తున్నాడు?

**డా. డేవిడ్ ప్లాట్:...**మనలో ప్రతి ఒక్కరు యేసు చేసిన విధంగానే చేయాలి. కొదిమందిని తీసుకుని, వారు కూడా యేసు క్రీస్తులా ఇతరులను ఎలా మార్చగలరో వారికి నేర్పించాలి.

**బిల్ హల్:...**నేడు క్రైస్తవ సంఘం, నిరంకుశమైన ప్రభుత్వానికి భయపడుతున్నది. వారు కోపగిస్తారని అమెరికను సంఘం భయపడుతున్నది.

**డా. రాబిస్ గల్లాటి:...**పౌలు, తిమోతీకు బోధించాడు, తిమోతీ నమ్మకస్తులకు, వారు ఇతరులకు బోధించారు. యేసు పౌలుకు బోధించాడని చెబితే, ఐదు తరాల ప్రజలు బోధించడం ఆ ఒక్క వచనంలో తెలుస్తుంది. పౌలుకు, యేసు బోధించాడని నేను నమ్ముతున్నాను.

**అనౌన్సర్a:...**యేసుకు శిష్యునిగా ఉండటమంటే ఏమిటనే ప్రశ్నకు జవాబు నిచ్చే ముగ్గురు అతిధులు - Dr. David Platt, మునుపొక చర్చికి పాస్టర్ గా పనిచేయశారు. అమెరికాలోని చాలా పెద్ద చర్చిలో చిన్న వయసులోనే పాస్టర్ అయ్యారు. అంతర్జాతియమిషన్ బోర్డు దక్షిణ బాప్టిస్ట్ కన్వెన్షన్ లో ప్రస్తుతం అధ్యక్షకునిగా ఉన్నాడు. *Radical: Taking Back Your Faith from the American Dream* తో కలిసి ఏడు పుస్తకాలను రచించాడు. రెండవ వ్యక్తి Dr. Robby Gallaty drugs అలవాటు లోంచి విడుదల పొంది, seminary లో చదివి, *Growing Up* and *Firmly Planted* తో కలిసి శిష్యరికం గురించి ఏడు పుస్తకాలను రచించాడు. Tennessee లో రెండవ అతి పెద్ద చర్చి Long Hollow Baptist చర్చిలో పాస్టర్ గా ఉన్నాడు.

మూడవ వ్యక్తి Bill Hull, pastor, teacher, *Disciple-Making Pastor* చర్చితో కలిపి 20 గ్రంథాల రచయిత. జాన్ ఆంకర్ బర్గ్ షోలో మాతో కలుసుకోండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:**...మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం. క్రైస్తవులమైన మనం ఏం చెయ్యాలని యేసు ఆసిస్తున్నాడనే అంశంపై అనేక కార్యక్రమాలను చేశాము. ప్రతీ క్రైస్తవుడు లోకంలోకి వెళ్లి శిష్యులను తయారు చెయ్యాలని యేసు కోరుతున్నాడని కార్యక్రమంలో ప్రేక్షకులకు పదే పదే చెప్పబడింది. ఆపని ఎలాగుంటుంది? దాన్నెలా చెయ్యాలి? ఈ అంశాన్ని గురించే మాట్లాడుతున్నాం. ఇప్పుడు ఇంకా కొన్ని అంశాల్ని చర్చిద్దాం మరొక సంగతి చెబుతున్నాను. మనం సత్యాన్ని పాటించాలి. లోకం మిమ్మును ద్వేషించినచో, మీకంటే ముందుగా నన్ను ద్వేషించిందని మీరు గ్రహించాలని యేసు చెప్పాడు. దాసుడు తన యజమానునికంటే గొప్పవాడు కాదు లోకులు నన్ను హింసించినచో మిమ్మును కూడా హింసింతురాన్నాడు. క్రీస్తుయేసునందు భక్తితో జీవిస్తే హిమ్సలొస్తాయని పౌలు చెప్పాడు.

ఇది కొంచం క్లిష్టమైన అంశం గనుక, మామూలుగా దీన్ని గురించి చర్చించాం. ఐతే, ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది ప్రజలు ఈ కార్యక్రమమును ఇంట్లో కూర్చుని చూస్తున్నాడు. లేదా ఇంటర్నెట్లో వింటున్నారు. వీరు ఈ కార్యక్రమాన్ని ఇంటర్నెట్లో చూసిన సంగతి ఇతరులకు తెలిసిపోతుందేమోనని భయపడుతున్నారు. మేము వారితో మాట్లాడుతున్నాము. వారిని మేము ప్రత్సహిస్తున్నాము. స్వేచ్ఛా సమాజాలలో జీవిస్తున్న వారిని అవకాశమిచ్చినప్పుడు నిలదీయని క్రైస్తవులతో కూడా మాట్లాడాలనుకుంటున్నాము. దేవ్ మీరు దీన్ని గురించి మాట్లాడారు – యేసును నమ్మిన వారు ఎలా ఉంటారని ప్రశ్నించారు, దీని వలన లాభమేమిటి? దీన్ని మీ సంఘానికెలా బోధించారో చెప్పండి. మీ జీవితంలో దేవుడెలా మాట్లాడాడో చెప్పండి.

**ప్లాట్:...**సరే, నా జీవితానికి, దేవుడు నాకిచ్చిన సంఘస్తుల జీవితాలకు, యేసు తన శిష్యులకు చెప్పిన ఈ మాటలు ఎలా అన్వయిస్తాయా అని ఆలోచించసాగాను. యేసు శిష్యులనెలా చేశాడు? తనను తాను ఉపేక్షించుకుని సిలువనెత్తుకొని నడవమన్నాడు. మనం ఈ రోజు సిలువనెంతో గౌరవిస్తున్నాం. అలాగే చెయ్యాలి. ఐతే మొదటి శాతాబ్దపు ప్రజలను దృష్టిలో పెట్టుకుని ఈ సంగతిని ఆలోచించండి. ఘోర నేరస్తులు మోయాల్సిన చిత్రహింసల పరికరాన్ని మోయాలి. ఇది మరణపు పిలుపు మీ కున్నదంతా విడిచి పెట్టకుంటే నా శిష్యులు కాలేరని లూకాలో యేసు చెప్పాడు. తన తల్లి దండ్రుల్ని, అక్క చెల్లెళ్ళను భార్యాబిడ్డల్ని అన్నదమ్ముల్ని విడిచిపెట్టకుంటే నా శిష్యులు కాలేరని యేసు క్రీస్తు చెప్పాడు.

ఈ వచనాల్ని జాగ్రత్తగా పరిశీలించాలి, యేసును మనం అనుసరిస్తున్నాము. కనుక శిష్యుల్ని చెయ్యడం గురించి మనం ఆలోచించినపుడు, వీలైనంత ఎక్కువ మందిని శిష్యులనుగా చెప్పాలనుకుంటాం. అంటే ఎక్కువ మందిని శిష్యులనుగా చేసేందుకు నిబంధల్ని సులభతరంగా మార్చివెయ్యాలన్నమాట. తద్వారా శిష్యుల్ని చెయ్యడమనేది పూర్తిగా మారిపోతుంది. చనిపోమ్మని ప్రజల్ని పిలుస్తున్నాం. ఈ ప్రపంచం ప్రజలకు అందించే అన్నిటికంటే కూడా ఎక్కువగా యేసుక్రీస్తును నమ్మమని ప్రజలను పిలుస్తున్నాం. యేసు దానికి యువకునికి, లూకా పన్నెండులో శిష్యులకు చెప్పినట్లు, “మీకున్నదంతా పేదలకు ఇవ్వాలంటే, వారు సరే నంటారు. ఎందుకంటె మనం క్రీస్తును నమ్ముతున్నాం. ఆయన కోసం మనం సమస్తాన్ని వదులుకోవాల్సినంత విలువైన వాడు”.

కనుక మన మందారం తప్పక ఇలా ప్రశ్నించుకోవాలి. యేసును అనుసరించేందుకు, ఆయన వదిలిపేయమన్న సమస్తాన్ని వదిలిపేయవలసినంత ముఖ్యమైన వాడా? ఈ ప్రశ్నను తప్పకుండా అడగాలి, నేను పాస్టరుగా ఉన్న చర్చి సభ్యులకు మనమందరం జీవితాల్ని వదిలిపేయమన్నా, ఏపని చేయమన్నా, దానిని వదిలి పేయమన్నా, దేనిని అమ్మిపేయమన్నా, ఆపని చేస్తానని చెప్పాలన్నాను. ఇది ఏదో తీవ్రవాదానికి చెందిన క్రైస్తవ సిద్ధాంతం అనుకోకండి. యేసు క్రీస్తును అనుసరించడమంటే ఇదే.

**ఆంకర్ బర్గ్:...**ఔను. వీటన్నిటినీ మీరు వదిలేస్తే నిత్యజీవం లభిస్తుందని యేసు చెప్పాడు.

**ప్లాట్:...**ఔను.

**ఆంకర్ బర్గ్:...**ఈ పని చెయ్యడం మంచిది. నిజానికి జీవితంలో ఈ పనే ముఖ్యం. యేసు చేసిన పనిని మనం వేరుగా చెయ్యడం లేదు పరిచర్య చేయించుకోడానికి కాదుగాని పరిచర్య చేసేందుకు, పలువురికి ప్రతిగా ప్రాణానిచ్చేందుకు వచ్చానన్నాడు. ఈ పనిలో మనమాయన్ను అనుసరించాలి. ఇది మంచిపని. అలాచేస్తే ఇక్కడ జీవితం పరిపూర్ణమౌతుంది. తనను సేవించేవారికి పరలోక నివాసాన్ని ఇస్తానన్నాడు. దాన్ని మనం నమ్ముతున్నట్లు లేదు.

**ప్లాట్:...**నిజమే. ధనికుడైన యువకునితో యేసు, "పోయి నీ ఆస్తిని అమ్మి బీదలకిమ్ము, పరలోకంలో ధనం లభిస్తుంది. వచ్చి, నన్ను వెంబడించమని చెప్పాడు". ధనాన్ని వదలమనడం కాక నిజమైన ధనం వద్దకు రమ్మంటున్నాడు. అల్ప కాల సుఖాలన్నిటినీ వనుకనే వదిలిపేసి, అతదితోనే నిత్యకాలముండే దీర్ఘకాల సుఖాలను పట్టుకోమంటున్నాడు. ఇదే దీన్లోని మంచి అంశం. అందుకే మనం క్రీస్తుకోసం సమస్తాన్ని వదులుకోవచ్చునను చెప్పాను. ఆయన విలువైన వాడు. తన మొత్తం ఆస్తికంటే అధిక విలువైన ధనం దాచిపెట్టబడి ఉన్న పొలాన్ని కొనుకున్న వ్యక్తిని గురించి యేసు మత్తయి 13: 44 లో చెప్పాడు. సంతోషంతో వెళ్లి తనకు కలిగిన దంతా అమ్మి ఆ పొలాన్ని కొనుకున్నాడని వాక్యం చెబుతున్నది సంతోషంతో, చిరునవ్వు ముఖంతో వెళ్ళాడు. నా సమస్తాన్ని వదిలేస్తున్నాను. ఎందుకు? ఎందుకంటె సమస్తాన్ని వదులుకోడానికి తగినంత విలువైనది దొరికింది. యేసు క్రీస్తు నిత్యకాలానికి అంత విలువైనవాడు. మనం దాన్ని విశ్వసించినపుడు ప్రపంచం అందిస్తున్న గొప్ప సుఖాలన్నిటితో పాటు సమస్తాన్ని వదులుకోడానికి కూడా సిద్ధపడతాం. వీటన్నిటి కంటే ఆయనే మెరుగైనవాడు.

**ఆంకర్ బర్గ్:...**రోబీ, నాకు తెలిసి మీరు రెండుసార్లు సమస్తాన్ని పోగొట్టుకున్నారు. ఔను కదా?

**గల్లాటి:...**ఔను.

**ఆంకర్ బర్గ్:...**అప్పుడేమనిపించింది? దాన్ని ఎలా పోగొట్టుకున్నారు?

**గల్లాటి:...**సరే, గత జీవితంలో నాకున్న డ్రగ్స్, మద్యపానం అలవాటుల వలన నాకున్న సమస్తాన్ని పోగొట్టుకున్నాను. తర్వాత పెండ్లి చేసుకుని, 2002 లో రక్షింపబడ్డాము. తర్వాత 2005 లో కత్రినా తుఫానులో మా దంపతులం సమస్తం పోగొట్టుకున్నాం. మా ఇంట్లో ఎనిమిది అడుగుల నీరు నిలిచింది. మా తల్లిదండ్రుల ఇంట్లో పన్నెండడుగుల నీరు మా చెల్లి ఇంట్లో పదిహేనడుగుల నీరు సమస్తం పోయింది. ఐతే, అదంతా మా మంచికే జరిగినట్లైంది.

అంశాన్ని వదిలేందుకు మీరు అనుమతిస్తే డేవిడ్ చెప్పిన మాటను ఇక్కడ గుర్తుచేస్తున్నాను. చాలా కాలం క్రితం ఒకరు చెప్పిన మాట నాకింకాగుర్తున్నది. మా ఊరిలోని ఒక చర్చికి యేసు పాస్టరుగా వస్తే, మా చర్చి మరింత పెద్దదిగా ఉంటుందన్నారు. అంటే, మేము అందర్నీ మా చర్చిలో ధారాళంగా చేర్చుకుంటున్నామన్నాడు. మా తలుపుల్ని విశాలంగా తెరిచాం. అందరూ ఆరాధనకు రావాలని కోరుతున్నాం. నేను చెప్పని దాన్ని ఊహించకండి. ప్రజలు క్రీస్తును నమ్మే పనిని సులభతరం చేశాం. ప్రభువు వద్దకు వచ్చే వారికి మేము ఎలాంటి నిబంధనల్ని విధించం. ఐతే క్రొత్త నిబంధనలో యేసు నిబంధనల్ని విధించడాన్ని చూస్తున్నాం. లూకా 9:57- 62 లో. నిన్ను వెంబడిస్తాను. మొదట నా తండ్రిని పాతిపెట్టి వస్తానన్నపుడు, మృతులు తమ మృతుల్ని పాతిపెట్టుకొననిమ్మని యేసు చెప్పాడు. నక్కలకు బొరియలు పక్షులకు గూళ్ళున్నాయి గాని తనకు స్థలం లేదని చెప్పాడు. నేను పెద్ద విమానాలలో తిరుగుతూ గొప్ప హోటళ్ళలో ఉండే పాస్టరును కాదు నాకు నిదురించే చోటు కూడా లేదన్నాడు. మరొకడు నా తల్లిదండ్రులకు చెప్పి వస్తానన్నాడు. నాగాటిపై చెయ్యి పెట్టి తిరిగి చూసేవాడు, దేవుని రాజ్యానికి అర్హుడు కాదు. నాతోరమ్మని యేసు చెప్పాడు. ఇది ఎదురు చూపులపై ఆధారపడింది.

కనుక, శిష్యరికం బృందంలో అందరూ కలిసి పనిచెయ్యడమే అద్భుతమైన అంశం. మీరు ఇతరులకు లెక్క అప్పగించాలి, మరొక సమాజంగా జీవిస్తున్నారు. ఇప్పుడిది మొదటికే వస్తున్నది. హింసలను గురించి మనం మాట్లాడుతున్నప్పుడు శిష్యరికంలో ఇతరులిస్తున్న మద్దతు గురించి ఎక్కువగా మాట్లాడం. గతంలో నాకు స్నేహితునిగా ఉన్న ఒక వ్యక్తిని గురించి పలుమార్లు చెప్పాను. అతనితో పదకొండేళ్లుగా మాట్లాడాలేదు. అతడిప్పుడు ఫోన్ చేశాడు. అతడికి సువార్త ఏమాత్రం నచ్చదు. దాన్ని వ్యతిరేస్తుంటాడు. నేను శిష్యరికం బృందం వద్దకెళ్ళి, నాకోసం ప్రార్థించండి ఎందుకంటె, అతన్తో మాట్లాడబోతున్నానదిని చెప్పాను. వారు నాకు మద్దతు నిస్తున్నందున నేను వారిపై ఆధారపడగలనని తెలుసు. నా సమస్యలలో వారు నా కోసం ప్రార్థిస్తారని తెలుసు. ఐతే, ఇదేమీ పెద్ద సమస్య కాదు. ఈ సంగతులను గురించే – బిల్, అమెరికా దేశం, ఈ హింసల విషయంలో ఇతర దేశం కంటే ఏవిధంగా వ్యత్యాసంగా ఉన్నదో వివరించండి.

**హాల్:…**నేడు లోకంలో క్రైస్తవ సంఘం నిరంకుశమైన ప్రభుత్వానికి భయపడుతున్నది. వారు కోపగిస్తారని అమెరికను సంఘం భయపడుతున్నది.

**ఆంకర్ బర్గ్:…**ఔను. నిజమే.

**హాల్:…**నేను ఈ హింసల సమస్యను గురించి, ఈ అంశాన్ని గురించి లోతుగా ఆలోచించాను. ఈ అంశానికొక ఉదాహరణగా రెండవ ప్రపంచ యుద్ధకాలంలో యూదులకొరకు వాదించి హతమార్చబడిన డైట్రిచ్ బోన్హోఫెరును చెప్పుకోవచ్చు. అతడు గొప్ప వేదాంతి, పాస్టరు. 1939 లో న్యూయార్కుకు వెళ్ళాడు. యుద్ధ కాలంలో అతడు న్యూయార్కులో ఉంటె మంచిదని చెప్పి స్నేహితులు అతణ్ణి అక్కడికి పంపించారు. యుద్ధం ముగిసిన తరువాత ఒక వేదాంతిగా, పాస్టరుగా జర్మనీ పునర్నిర్మాణానికి అతడెంతగానో సహాయ పడగలడన్నారు. దేవుడు అధిక వేల ఇచ్చి సంపాదించిన దానిని మనం చవక చేయకూడదని అతడు చెబుతుండేవాడు. న్యూయార్కులో కేవలం 27 రోజులు మాత్రమే సువార్త చెప్పగలిగాడు ఇది దేవుని చిత్తమా కాదా అనే సంగతి

నాకు తెలియాలన్నాడు. రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభానికి ముందు న్యూయార్కు రేవు నుండి జర్మనీకి వెళుతున్న ఓడలో 1939 సెప్టెంబరులో ప్రయాణించాడు. హింసించబడుతున్న యూదులకు, హింసిస్తున్న నాజీలకు మధ్య నిల్చుని పరిచర్యను కొనసాగించాడు. తర్వాత ఉరి శిక్షవేయబడి 1945, ఏప్రిల్ ఫ్లోసెన్బర్గ్ చెరసాలలో మెట్లెక్కుతున్నప్పుడు అనేకులు దీన్ని అంతమంటారు గాని నాకైతే ఇది ఆరంభమన్నాడు.

**ఆంకర్ బర్గ్:...**ఔను. డేవిడ్, మీరిప్పుడు చెప్పండి. మనం సర్వలోకానికి వెళ్లి సువార్తను ప్రకటించాలని సర్వ జనులను శిష్యులనుగా చేయాలని, తాను ఆజ్ఞాపించిన వాటన్నిటినీ ప్రజలు గైకోనాలని యేసు ఆజ్ఞాపించాడు. ఇది చాలా పెద్ద పనిలా అనిపిస్తుంది. యేసు ఇలాగే జీవించాడు. యేసు జీవితంలో ఏది ప్రత్యేకంగా ఉన్నది?

**ఫ్లాట్:...**యోహాను 17 లోని సంగతులు. ప్రత్యేకంగా ఉన్నాయి. దేవుని ప్రేమను ప్రజలకు తెలపాలనుకున్న వ్యక్తులలో యేసు ముఖ్యుడు. యోహాను 17 లో తన పరిచర్యను ముగించాడు. తాను చేసిన పనుల్ని చెబుతున్నాడు. తండ్రి ఎదుట ప్రార్థిస్తూ తాను చేసిన ఏఒక్క అద్భుతాన్ని గురించి ప్రస్తావించలేదు. తనను అనుసరించిన జన సమూహాల్ని గురించి ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. ఐతే తన శిష్యులైన ఈ చిన్న బృందాన్ని గురించి 40 సార్లు ప్రస్తావించాడు. ప్రపంచంలో ఏ ఒక్కరూ పరిచర్యలో గడపనంత కాలాన్ని యేసు ఈ బృందంతో గడిపాడు. యేసు, ప్రజలను అధికంగా ప్రేమించినందున, తాను వెళ్ళిపోయినా తర్వాత, వారికి సువార్తను ప్రకటించేందుకు శిష్యులకు పరిశుద్ధాత్మనే శక్తినిచ్చాడు. ఈ కాలపు అమెరికనులను అధికంగా ప్రేమించిన యేసు మొదటి శతాబ్దపు పన్నెండుగురు యూదులకు తన శక్తినిచ్చాడని ఒకరన్నారు.

మనమెక్కడ నివసిస్తున్నప్పటికి, ప్రేక్షకులు ఈ కార్యక్రమాన్ని ఎక్కడ చూస్తున్నప్పటికి, ఈ దేశంలోనైనా మరో దేశంలోనైనా – యేసు మహిమ కోసం ప్రజల్ని ప్రభావితం చేసేలా జీవిస్తున్నామా లేదా అనేది చూసుకోవాలి. యేసు చేసినట్లే అందరం చెయ్యాలి. శిష్యుల్ని చెయ్యాలి. చుట్టు ప్రక్కల వారిని క్రీస్తువైపుకు నడిపించండి. ఇతరుల్ని ప్రభావితం చేసి వారు క్రీస్తును అనుసరించేలా చేసేందుకు, క్రీస్తును అనుసరించే సామర్థ్యాన్ని పెంపొందించుకుని ప్రజల జీవితాలను ఎలా మార్చాలనేది వారికి నేర్పించండి. సువార్త

ఈవిధంగానే భూదిగంతాల వరకు వ్యాపిస్తుంది. శిష్యులను చేసే శిష్యులవలన సువార్త భూదిగంతాలాకు వ్యాపిస్తుంది.

యేసు ఇలాంటి మాదిరినే చూపాడు. జాగ్రత్త పడకపోతే అంశాన్ని వదిలిపేస్తాం. మన ఆరాధనలకు అధిక సంఖ్యలో ప్రజలు రావాలనుకుంటాం. ఈ సభలను ఏర్పాటు చేస్తాం. ఆ కార్యక్రమాలాను నడిపిస్తాం. వాస్తవమేమిటంటే, ప్రజలకు సువార్తను పంచి విస్తరింపచేయమని యేసు క్రీస్తు చెప్పాడు.

**ఆంకర్ బర్గ్:...**రాబీ, పౌలు కూడా దీన్ని ఆచరించాడు. యేసు బోధలను పాటించాడు. అతడేమన్నాడు?

**గల్లాటి:...**ఔను. రెండవ తిమోతీ 2:1-2 చెబుతున్నది, - "కుమారుడా, క్రీస్తు యేసు నందు కృప చేత బలవంతుడవు కమ్ము అనేక సాక్ష్యుల ఎదుట నా వలన వినిన సంగతులను, ఇతరులకును బోధించుటకు , నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము. రెండవ వచనంలో నాలుగు తరాల శిష్యులుండటం ఆసక్తికరంగా ఉన్నది". పౌలు తిమోతీకి బోధించాడు తిమోతీ నమ్మకస్తులకు, వారు ఇత్తరులకు బోధించారు. యేసు, బోధను పౌలు అంగీకరించడాన్ని లెక్కిస్తే, ఆ ఒక్క వచనంలో ఐదు తరాల శిష్యరికం కనిపిస్తున్నది. పౌలు దీన్ని యేసు వద్ద నేర్చుకున్నాడనుకుంటాను. పౌలు యేసును గురించిన సంగతులను విన్నాడు పునరుత్థానుడైన యేసుతో పౌలు అరేబియాలో కొంతకాలం గడిపి ఉండవచ్చు. ఐతే, యోహాను 17:4 లో, "నీవు నాకిచ్చిన పనిని పూర్తిగా నెరవేర్చితినని". యేసు చెప్పడం ఆసక్తికరం. నెరవేర్చితిననే ఇదే మాటను యేసు శిలువపైన వేలాడుతున్నప్పుడు కూడా వాడడాన్ని చూడగలం. కనుక డేవిడ్ చెప్పినట్లు దేవుడు యేసుకు ఏపని అప్పగించాడని మనం అడగాలి. ఆ పని సిలువపై మరణం కాదు, యేసు ఇంకా జీవించే ఉన్నాడు. ఇది అద్భుతాలు కాదు. బోధలు మంచివే గాని ఇవి బోధలు కూడా కావు. ఇది శిష్యులనుగా చేసేందుకు. యుగినీ పీటర్సన్ దీన్ని చక్కగా చెప్పాడు. యేసు తన పరిచర్యలో పదింట తొమ్మిది వంతుల భాగాన్ని పెన్నెండుగురు యూదులకే పరిమితం చేశాడు. మనం కూడా ఆలా చెయ్యాలన్నాడు.

**ఆంకర్ బర్గ్:...**ఔను. మిమ్మల్ని రెండు ప్రశ్నలడగాలనుకుంటున్నాను. ఈ పని చేస్తానని ఒకరన్నారనుకోండి. ఎలా ప్రారంభించాలి?

**గల్లాటి:...**ఈ పనిలో అనేక సంగతులు ఇమిడి ఉన్నాయి. ఐతే మొదటిది ప్రార్థన, యేసు, శిష్యులను ఎన్నుకోక ముందు చాలా కాలం ప్రార్థించాడు. కనుక ప్రార్థనతో ప్రారంభించండి, తమకు తెలిసిన వారినే ఎంపిక చేసుకొమ్మని నేను ఎప్పుడూ చెబుతుంటాను. ఆరాధన తర్వాత వచ్చి శిష్యరికం బృందంలో చేరమని మేము ప్రజలతో ఎన్నడూ చెప్పాము. ఈ పనికొక పద్ధతి ప్రకారంగా చెయ్యాలి, మాతోకలిసున్న వారిని పరిచయిస్తులనే తీసుకుంటాం.

ఏమేం చెయ్యకూడదో చెబుతున్నాను. ఈ పనిని నేను సిఫారసు చెయ్యను. మీరు ఒకరి వద్దకు ముఖ్యంగా మీ కంటే పెద్ద వయస్సు వ్యక్తి వద్దకు వెళ్లి మిమ్మల్ని శిష్యులనుగా చేయనా? అని అడగకూడదు. సాధారణంగా దీన్లో మీకు విజయం లభించదు. డేవిడ్ నాతో చెప్పినట్లుగా మీరు చెప్పాలి. మీరు మాతో కలిసి బైబిలు అధ్యయనాల్లో పాల్గొని, లేఖనాల్ని కంటస్థం చేస్తూ ప్రతీ వారం మాతో కలుసుకుంటారా? అనాలి. చాలా మంది సరేననడం చూసి ఆశ్చర్యపోగలరు. ప్రార్థనతో పనిని ప్రారంభిస్తే ఫలితాలు ఆశ్చర్యంకలిగిస్తాయి.

**ఆంకర్ బర్గ్:...**శిష్యరిక బృందం లక్ష్యమేమిటి?

**గల్లాటి:...**శిష్యరిక బృందపు లక్ష్యం యేసు క్రీస్తు వలె జీవితాన్ని గడపడం, క్రీస్తును పోలి జీవించేందుకు ప్రయత్నిస్తూ ఇతరులకు అల జీవించమని బోధించడం. దీన్ని మునుపే చెప్పాను. యేసును అంగీకరించని శిష్యరికం, శిష్యరికంకానేరదని చెబుతున్నాను. ఎందుకంటె మీరు బైబిలు సత్యాల్ని తెలుసుకుని అధ్యయనం చేస్తున్నారనుకోండి- దానికొక కాలమున్నది, స్థలమున్నది. అది కేవలం బైబిలు అధ్యయనమౌతుంది. అనేక బైబిలు అధ్యయనాలు జరుగుతున్నాయని తెలుసు. అవి మంచివే, శిష్యరికానికి బైబిలే కేంద్ర స్థానంగా

ఉన్నది. ఐతే దానిని అనుకరించాలి, కనుక కూడికలలో వాక్యాన్ని చర్చిస్తూ, బైబులును అధ్యయనం చేస్తూ, యేసు క్రీస్తు ఆజ్ఞల ప్రకారం జీవిస్తూ, దీనంతటినీ ఇతరులకు ప్రకటించాలని ఆ శిష్యులకు చెప్పాలి.

**ఆంకర్ బర్గ్:...**శిష్యరిక బృందంలో ఉన్న వారు ఒకటిన్నర ఏడాది పాటు క్రమంగా కలుసుకోవాలని చెప్పండి. ఆ తర్వాత వారే ఒక బృందాన్ని స్థాపించి సేవ ప్రారంభించవచ్చు.

**గల్లాటి:...**ఔను. ఈ సంగతి ముందే చెప్పాలి. ఒక నిబంధనను తయారు చేసి అందరం కలుసుకున్నపుడు దానిలో సంతకాలు చేస్తాం. ఎందుకంటె ప్రజలు శిష్యుల్ని తయారు చెయ్యలేక పోవడానికి రెండు కారణాలున్నాయి. మొదటిది వారికి శిష్యరిక తర్ఫీదు లేదు. ఇది క్లిష్టతరం. ఇది కష్టమైన పని. ఇక్కడ వీరు మునుపెన్నడూ చేయని ప్రయాణం చెయ్యాల్సి వస్తుంది. రెండవ కారణం ఏం చెయ్యకుండా ఊరకే కూర్చుంటారు. ఏం చెయ్యాలని మాకు అర్థం కావడం లేదని చెబుతారు. ఐతే, ఈ పనిలో సహాయపడేందుకు ఇప్పుడు లోకంలో అనేకమైన వనరులున్నాయి. దీన్ని గురించిన అంశం చెబుతున్నాను. మొదటి అడుగు చాలా కష్టం. ఐతే మొదటి అడుగు తర్వాత జీవితం మారిపోతుంది.

**ఆంకర్ బర్గ్:...**ఔను. ప్రజలారా! వీరు రాసిన పుస్తకాలను చదవండి. రోబి, ఇటీవల వ్రాసిన పుస్తకం 'గ్రోయింగప్' లో, తక్కువమంది ఉన్న శిష్యరిక బృందంలో చేయవలసిన పనుల్ని గురించిన వివరాలున్నాయి. అన్ని సంగతులను రాశాడు. ఆ వివరాల్ని తెలుసుకోవాలంటే, దీనిని చదవండి. ఇది మీకు ప్రోత్సాహాన్నిస్తుంది. దీన్ని చదివి మీరు విస్తుపోతారు. గతంలో డేవిడ్ ఉన్న పరిస్థితి, దేవుడతడిని ఎలా నడిపించాడు. ఎలా పాస్టరయ్యాడనే వివరాలు వ్రాసాడు. వీరిద్దరినీ  ప్రభావితం చేసిన మరొక పుస్తకం – 'జీసస్ క్రైస్ట్ : డిసైపుల్ మేకర్' బిల్ కార్యక్రమాన్ని ముగుస్తుండగా, దీన్ని చూస్తున్న ప్రేక్షకులను మళ్ళీ ప్రోత్సహిస్తున్నాను. ఇది, కేవలం పెద్ద పాస్టర్ల కోసం మాత్రమే కాదు. ఇది మామూలు క్రైస్తవులకోసం, ఇది ఫలిస్తుంది దైవాత్మ దీన్ని ఫలింపజేస్తాడు. యేసు ఈ మాటనే చెప్పాడు. ఇంకా, వీరినెలా ప్రోత్సహించాలి?

**హాల్:...**గుర్తింపు లేదని భయపడకండి మీరు ప్రపంచాన్ని మార్చాలని తలిస్తే, ఆ పనికి ముప్పై మూడున్నర ఏళ్లున్నట్లైతే, ముప్పై ఏళ్ళ మీ గ్రామంలోనే ఉండమని దేవుడంటే, అక్కడ చేతిపనులను నేర్చుకోండి. మందిరంలో ఆరాధనను ఆచరించండి. బైటకెళ్లి పెద్ద పనులేవీ చేయకండి. మామూలు పనులనే చెయ్యండి. ఈ కాలంలో మనం విజయాన్ని కొలిచి చూసే విధానం నాకు ఎంతో వినోదంగా కనిపిస్తున్నది. ఐతే, యేసు పరిచర్యను ప్రారంభించిన ఈ తేలికైన విధానాన్ని నేడు కూడా అందరూ పొగుడుతున్నారు. ఆయన దానిపై దృష్టినిలిపాడు మనం కూడా దృష్టినిలపాలి అంటున్నాడు. యేసు క్రీస్తును అనుసరించాలి. ఆ తర్వాత మనం యేసు క్రీస్తువలె మారినప్పుడు క్రీస్తు ఇతరులను ప్రభావితం చేసినట్లుగా మనం కూడా, యేసు క్రీస్తు వ్యక్తిత్వం ద్వారా, ఆయనలో పనిచేస్తున్న దేవుని శక్తి ద్వారా ఆయనలో పనిచేస్తున్న దేవుని శక్తి ద్వారా మనం కూడా ఇతరులను ప్రభావితం చెయ్యగలం.

మీరు పాస్టరుగా ఉండాల్సిన పనిలేదు. మీకు Ph. D ఉండాల్సిన పనిలేదు. క్రీస్తుపై మీకున్న అధిక ప్రేమను బట్టి సువార్తను మీలో దాచుకోలేని వ్యక్తిగా ఉంటె చాలు.

**ఆంకర్ బర్గ్:...**ఔను. చూడండి. ఈ ముగ్గురు నాకెంతో ఇష్టం డేవిడ్ కున్న వినయాన్ని బట్టి అతడంటే ఇష్టం. అతడు యేసును గురించి మాట్లాడితే మన హృదయం సంతోషంతో నిండుతుంది. రోబి మా పాస్టరు గనుక అతడంటే ఇష్టం. మా చర్చిని నడిపిస్తున్నాడు. మా సంఘం అభివృద్ధి చెందుతున్నది, పెరుగుతున్నది. ఈ అభివృద్ధిలో మేము సమస్యల నెదుర్కుంటున్నాం భవిష్యత్తులో దేవుడింకా హెచ్చిస్తాడని ఆశిస్తున్నాం. బిల్ మీరు గతంలో ఇలాంటి వాల్లకెంతో సహాయపడ్డారు. ఇరపై గొప్ప పుస్తకాల్ని రాశారు. మీ కటిన శ్రమను బట్టి వందనాలు. ఈ కార్యక్రమంకోసం మీరు చాలా మందితో వ్యక్తిగతంగా మాట్లాడినందుకు వందనములు.

ఈ కార్యక్రమంను చూస్తున్న మీకు ఇది అధిక ప్రోత్సాహాన్నిస్తుందని, ఈ పనిని చేయగలమనే ధైర్యాన్నిది అందిస్తుందని, యేసు సహాయపడతాడని నమ్ముతున్నాను.

మీరు ముగ్గురు వచ్చి, ఈ కార్యక్రమంలో కలుసుకుని ప్రేక్షకులతో మాట్లాడినందుకు వందనములు. భవిష్యత్తులో కూడా దేవుడిలాగే మిమ్మల్ని వాడుకోవాలని ప్రార్దిస్తున్నాం.

ప్రజలారా, చూస్తూనే ఉండండి, ఈ నాలుగు కార్యక్రమాలలో వీరు చెప్పిన సమాచారాన్ని మీరెలా పొందాలో ఆ వివరాల్ని తెలుపుతాము.

ముగిస్తుండగా ఒక ప్రశ్న, నీవు యేసుకు శిష్యుడవా?తన ముత్తం ఆస్తికంటే అధికవిలువైన దానం దాచిపెట్టబడి ఉన్న పొలాన్ని కనుగున్న వ్యక్తిని గురించి యేసు క్రీస్తు చెప్పాడు. సంతోషంతో వెళ్ళి తనకు కలిగిన దంతయూ అమ్మి ఆ పొలాన్ని కొనుక్కున్నాడు. సంతోషంతో చిరునవ్వుతో తనకున్న దాన్నంతటినీ అమ్మి ఆ పొలాన్ని కొనుక్కునేందుకు సిద్ధమయ్యాడు. ఎందుకు? ఎందుకంటె సమస్తాన్ని వదులుకోడానికి తగినంత విలువైనది దొరికింది. యేసు క్రీస్తు నిత్యకాలానికి అంత విలువైనవాడు. క్రీస్తు అంత విలువైన వాడని విశ్వసించినపుడు. ప్రపంచం అందిస్తున్న గొప్ప సుఖాలను కూడా వదిలి వేసి ఆయనను అనుసరించడానికి సిద్ధపడతాం.

యేసు క్రీస్తుతో నీవు, “నన్ను ఎక్కడికి పంపించినా వెళతాను, ఏం చెప్పినా చేస్తానని చెప్పాలి”. నన్ను నీ ఇష్టప్రకారం వాడుకో. నేను నీ వాడిని. యేసు మీ ప్రార్ధనకు జవాబిస్తాడు. మీలో సంతోషం మొదలౌతుంది.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ **8977**

చట్టనూగా, **TN 37414** అమెరికా.

మా వెబ్ సైట్: **JAshow.org**